# బీఆర్‌ఎస్‌కు తగ్గని ప్రజల ఆదరణ



బీఆర్‌ఎస్‌లో చేరిన వారితో మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

- మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు
- పార్టీలో పలువురి చేరిక

దేవరుప్పుల, అక్టోబర్ 30: పాలకుర్తి నియోజకవర్గ వ్యాప్తంగా శరవేగంగా జరిగిన అభివృద్ధి, ఇంటింటికీ అందిన సంక్షేమ ఫలాల మూలంగా ప్రజల్లో బీఆర్‌ఎస్‌కు ఆదరణ తగ్గలేదని మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. దీంతో కాంగ్రెస్ నుంచి అభ్యర్థులుగా నిలబడడానికి జంకుతున్నారని విమర్శించారు. వారికి విధిలేక విదేశాల నుంచి డంప్ చేసుకునే పరిస్థితి వచ్చిందని ఎద్దేవా చేశారు. పర్వతగిరిలో మంత్రి నివాసంలో దేవరుప్పులకు చెందిన కాంగ్రెస్ దళిత యువకులు బీఆర్‌ఎస్‌లో చేరారు. వారికి మంత్రి గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అరవై ఏండ్ల శనిని పారదోలి గ్రామాల్లో మౌలిక వసతులు కల్పించారన్నారు. కాంగ్రెస్ నాయకులను ప్రజలు విశ్వసించడం లేదన్నారు. దీంతో కాంగ్రెస్ క్యాడర్ ఆ పార్టీని వీడి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారన్నారు. దీంతో కాంగ్రెస్ పక్షాన అభ్యర్థులు కరువు ఏర్పడిందన్నారు. పార్టీలో చేరిన వారికి అండగా ఉంటామన్నారు. చింత భిక్షపతి, చింత పుల్లయ్య, గడ్డం స్వామి, జోగు సంతోష్, జోగు ఎల్లయ్య, జోగు యాదగిరి, సాయి ప్రకాశ్, ఇందిరమ్మ, ఉప్పుల కొండయ్య, మల్లమ్మ, బాకి ఉప్పలయ్య, జలగం యాదగిరి, పాసిల్ల ఏసోబు, డానియల్ బీఆర్‌ఎస్‌లో చేరినవారిలో ఉన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల నాయకులు ఏల సుందర్, జోగు సోమనర్సయ్య, మాజీ సర్పంచ్ చింత యాదగిరి, జోగు ఐలుమల్లు, జోగు ఐలయ్య, ఉప్పుల సోమయ్య, చింత పరశరాములు, చింత మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



శ్రీహరికి పుష్పగుచ్ఛం అందిస్తున్న సయ్యద్ హుస్సేన్‌పల్లె నేతలు

## 'కడియం శ్రీహరికే మా మద్దతు'

చిల్పూరు, అక్టోబర్ 30 : బీఆర్‌ఎస్ స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే అభ్యర్థి కడియం శ్రీహరిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని సయ్యద్ హుస్సేన్ పల్లె గ్రామ నాయకులు అన్నారు. సోమవారం హనుమకొండలో కడియం శ్రీహరిని క్లస్టర్ 4ఇన్‌చార్జి ఆధ్వర్యంలో సయ్యద్ హుస్సేన్‌పల్లె గ్రామస్తులు కడియంను కలిసి మద్దతు తెలిపారు. ఆయన విజయం కోసం కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కుంచాల రాజు, నర్రింగుల రాములు, బాష బోయిన రాజు, ముక్కెర అశోక్, రఘుపతి, గొడుగు యాదగిరి, బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బస్వ మల్లేశ్

## కడవెండిలో బీఆర్‌ఎస్ పార్టీకి ఎదురు లేదు

దేవరుప్పుల, అక్టోబర్ 30 : కడవెండిలో బీఆర్‌ఎస్‌కు ఎదురు లేదని, ప్రజలంతా దయన్న వెంటే ఉన్నారని పార్టీ మాజీ మండలాధ్యక్షుడు బస్వ మల్లేశ్ అన్నారు. గ్రామంలో బీఆర్‌ఎస్ బూత్ లెవల్ ఎంపిక సమావేశం దొడ్డి కొమురయ్య స్మారక భవనంలో గ్రామ కమిటీ అధ్యక్షుడు తాటిపల్లి మహేశ్ అధ్యక్షతన సోమవారం నిర్వహించారు. పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, మండల నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి హాజరై మాట్లాడారు. కార్యకర్తలు సమన్వయంతో పని చేసి దయాకర్‌రావుకు భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి మనోహర్‌రావు, చామల విక్రంరెడ్డి, కొల్లూరు సోమయ్య, కోతి ప్రవీణ్, మండల ప్రధాన కార్యదర్శి చింత రవి, రైతు బంధు గ్రామ కోఆర్డినేటర్ లీనారెడ్డి, పీఏసీఎస్ వైస్‌చైర్మన్ నక్క రమేశ్, ఏఎంసీ డైరెక్టర్ భిక్షపతి, పార్టీ అధికార ప్రతినిధి హనుమంతు, రత్నాకర్‌రెడ్డి, సాయిలు, రఫెల్‌రెడ్డి, అంజిరెడ్డి, ఉప సర్పంచ్ కే నాగేశ్, ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు మల్లేశ్ పాల్గొన్నారు.

## ఆటో యూనియన్ అధ్యక్షుడిగా రవి ఎన్నిక



దేవరుప్పుల, అక్టోబర్ 30: మండల కేంద్రంలోని యువచైతన్య ఆటో యూనియన్ ఎన్నికలు సోమవారం నిర్వహించారు. దేవరుప్పులకు చెందిన పసుల రవి అధ్యక్షుడిగా ఎన్నుకున్నారు. అలాగే ఉపాధ్యక్షుడిగా జాటోత్ నర్సింహులు, ప్రధాన కార్యదర్శిగా చింత యాదగిరి, కోశాధికారిగా బొందుగుల యాకస్వామి, గౌరవాధ్యక్షుడిగా ఉల్లి చంద్రసేనాచారి, కార్యవర్గ సభ్యులుగా నడిదె చల్మారెడ్డి, గోలి మల్లారెడ్డి, రమేశ్, శ్రీనివాస్, యాకయ్య, భిక్షపతి, పరశురాములు, సోమసుందర్ ఎన్నుకున్నారు.



కడవెండిలో జీపీ వద్ద మాట్లాడుతున్న ఎస్సై శ్రవణ్‌కుమార్

## నిర్భయంగా ఓటును వినియోగించుకోవాలి

దేవరుప్పుల, అక్టోబర్ 30: ఓటును ప్రజలు నిర్భయంగా వినియోగించుకోవాలని ఎస్సై శ్రవణ్‌కుమార్ అన్నారు. మండలంలోని కడవెండి, కోలుకొండ, రాంచంద్రాపురం గ్రామాల్లో పోలీసులు, బీఎస్‌ఎఫ్ జవానులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ కూడళ్లలో ఎస్సై శ్రవణ్‌కుమార్ మాట్లాడారు. వచ్చే ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో ఓటు వేయాలన్నారు. ఎలాంటి ప్రలోభాలకు లోను కాకుండా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ పోలీసులు, బీఎస్‌ఎఫ్ జవానులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.





పురస్కారం అందుకుంటున్న సత్యనారాయణ, భుజేందర్

## పాలకుర్తి కవులకు విశిష్ట సేవా పురస్కారం

పాలకుర్తి, అక్టోబర్ 30 : కళ, సాహిత్య, సంస్కృతి రంగాల్లో చేసిన సేవలకు పాలకుర్తికి చెందిన సోమనాథ కళాపీఠం అధ్యక్షుడు, కవి డాక్టర్ రాపోలు సత్యనారాయణ, బమ్మెర గ్రామానికి చెందిన పోతన సాహిత్య కళావేదిక అధ్యక్షుడు, కవి మాన్యపు భుజేందర్ విశిష్ట సేవా పురస్కారం అందుకున్నారు. ఆదివారం జనగామలో కవి రచయిత కొలిపాక బాలయ్య 85వ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఓ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ సాహిత్య అకాడమీ తొలి చైర్మన్ డాక్టర్ నందిని సిధారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ఈ వారికి పురస్కారాలను ప్రదానం చేసి శాలువాలతో సన్మానించారు.

## పాలకుర్తిలో దీనంగా మారిన కాంగ్రెస్ పరిస్థితి

**బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్**

పాలకుర్తి, అక్టోబర్ 30 : పాలకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ పరిస్థితి దీనంగా మారిందని బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు, కేయూ జేఏసీ వైస్ చైర్మన్ మేడరపు సుధాకర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హనుమాండ్ల యశస్వినిరెడ్డి, ఝాన్సీరెడ్డి పాలకుర్తిలో నిర్వహించిన ర్యాలీ అట్టర్ ఫ్లాప్ అయ్యిందని కనీసం నియోజకవర్గంలో ఎన్ని గ్రామాలు ఉన్నాయో కూడా వారికి తెలియదని ఎద్దేవా చేశారు. భారత పౌరసత్వం లేని ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ శ్రేణులను మోసం చేసిందన్నారు. మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు పాలకుర్తి ప్రజల ప్రేమాభిమానాలతో అత్యధిక మెజార్టీతో గెలుస్తారన్నారు. సమావేశంలో సంఘం నాయకులు జలగం నాగరాజు, గాదెపాక సాగర్, వంగాల అశోక్, జోగు కృష్ణ, తోకల శోభన్, అరుణ్, వీ ప్రణయ్, నవీన్, భాస్కర్, ఈశ్వర్ పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న బీఆర్‌ఎస్వీ జిల్లా అధ్యక్షుడు సుధాకర్

# బీఆర్‌ఎస్ శ్రేణుల ఇంటింటా ప్రచారం

- మంత్రి ఎర్రబెల్లిని భారీ మెజార్టీతో గెలిపించాలి
- బీఆర్‌ఎస్ నాయకులు

పాలకుర్తి, అక్టోబర్ 30 : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ నాయకులు విస్తృత ప్రచారం చేస్తున్నారు. మండల ఇన్‌చార్జి, బీఆర్‌ఎస్ పార్టీ బూత్ కన్వీనర్లు, కో-కన్వీనర్లు, సర్పంచ్‌లు, ఉపసర్పంచ్‌లు, గ్రామ కమిటీ అధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులు, సోషల్ మీడియా ఇన్‌చార్జిలు, యూత్ నాయకులు, మహిళలు కలిసి ఆయా గ్రామాల్లో వేర్వేరుగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పస్నూరి నవీన్‌కుమార్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు యాకాంతారావు, మండల ఇన్‌చార్జి శ్రీనివాస్‌రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం వారు మాట్లాడుతూ అన్ని గ్రామాల్లో సీసీ రోడ్లు, ప్రతి ఇంటికి మిషన్ భగీరథ తాగు నీరు, వైకుంఠధామాలు, పల్లె ప్రకృతి వనాలు, ఆసరా పింఛన్లు ప్రజలకు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అందించిందన్నారు. దేవాలయ అభివృద్ధికి మంత్రి ఎనలేని కృషి చేశారన్నారు. బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టో ద్వారా అన్ని వర్గాలకు న్యాయం చేస్తుందని చెప్పారు. ఎర్రబెల్లి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా అనేక సేవా కార్యక్రమాలు నిర్వహించారని ప్రజలకు వివరించారు. కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. గడపగడపకూ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ, అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఓటు అభ్యర్థించారు. కార్యక్రమంలో పాలకుర్తి, ఏఎంసీ చైర్మన్ ముస్కు రాంబాబు, కొడకండ్ల ఏఎంసీ మాజీ చైర్మన్ రాఘవరావు, సర్పంచ్ బుర్కు కుమార్, ఉప సర్పంచ్‌లు రవి, కూనూరు కృష్ణమూర్తి, గ్రామ అధ్యక్షులు కడుదుల కర్ణాకర్‌రెడ్డి, రమేశ్‌రావు, చింతకింది ఉపేందర్, కూనూరు మధూ గౌడ్, మండల కోఆప్షన్ సభ్యుడు సర్వర్‌ఖాన్, సోమేశ్వర్‌రావు, బండి కొండయ్య, కమ్మగాని వెంకటేశ్, కమ్మగాని రమేశ్, కృష్ణ, డీ గణేశ్ పాల్గొన్నారు.

### కొడకండ్లలో..

కొడకండ్ల : మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు గెలుపు కోసం, లక్ష్మక్కపల్లి గ్రామంలో అభయాంజనేయస్వామి ఆలయంలో ప్రచారాన్ని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు సింధె రామోజీ ప్రారంభించారు. గ్రామంలో ఇంటింటికీ తిరుగుతూ బీఆర్‌ఎస్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు, చేసిన అభివృద్ధిని వివరించారు. దీనిపై ప్రజల నుంచి అనూహ్య స్పందన వచ్చిందని ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, టీఎస్‌ఈజీసీ సభ్యుడు అందె యాకయ్య, మార్కెట్ చైర్మన్ పేరం రాము, ఎంపీపీ ధరావత్ జ్యోతి, ఎన్నికల ఇన్‌చార్జి భానూ కిరణ్, వెంకటేశ్వర్‌రావు, పార్టీ ఉపాధ్యక్షుడు ఎండి అసిఫ్, యూత్ మండల అధ్యక్షుడు దేశగాని సతీష్, దేవస్థాన డైరెక్టర్ కే కుమార్ పాల్గొన్నారు.

పాలకుర్తిలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు →





కొడకండ్ల : ఇంటింటా ప్రచారం చేస్తున్న ప్రజాప్రతినిధులు, బీఆర్‌ఎస్ నాయకులు